# اَلسُّنَنُ وَالنَّوَافِلُ

# 19. సున్నతు మరియు నఫిల్ నమాజులు

**మతసిద్ధాంతం 277 :** మహాప్రవక్త (స.అ.సం.) గారు విడవకుండా తప్పక ఆచరించుచుండిన నఫిల్ నమాజు ఉమ్మత్ కొఱకు సున్నతెముఅక్కఁదాగా రూపొందినవి.

**మతసిద్ధాంతం 278 :** జుహర్ ఫరజుకు ముందు నాలుగు రకాతులు, ఫరజ్ తర్వాత రెండు రకాతులు, మగ్రిబ్ ఫరజ్ తర్వాత రెండు రకాతులు, ఇషాలో ఫరజ్ తర్వాత రెండు రకాతులు, ఫజర్ నమాజులో ఫరజ్‌కు ముందు రెండు రకాతులు మొత్తం పన్నెండు రకాతులు సున్నత్ ఆచరించుట.

**మతసిద్ధాంతం 279 :** సున్నత్ మరియు నఫిల్ నమాజులు ఇంటిలో ఆచరించుట ఉత్తమం.

**మతసిద్ధాంతం 280 :** రాత్రి వేళ తహజ్జుద్‌లో ప్రవక్త (స.అ.సం.) గారి నమాజు వితరుతో సహా 9 రకాతులు ఉండేవి.

عَنْ عَبْدِاللّٰهِ بْنِ شَقِيْقٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ سَأَلْتُ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا عَنْ صَلَاةِ رَسُوْلِ اللّٰهِ ﷺ عَنْ تَطَوُّعِهِ فَقَالَتْ كَانَ يُصَلِّيْ فِيْ بَيْتِيْ قَبْلَ الظُّهْرِ أَرْبَعاً ثُمَّ يَخْرُجُ فَيُصَلِّيْ بِالنَّاسِ ثُمَّ يَدْخُلُ فَيُصَلِّيْ رَكْعَتَيْنِ وَكَانَ يُصَلِّيْ بِالنَّاسِ الْمَغْرِبَ ثُمَّ يَدْخُلُ فَيُصَلِّيْ رَكْعَتَيْنِ ثُمَّ يُصَلِّيْ بِالنَّاسِ الْعِشَآءَ وَيَدْخُلُ بَيْتِيْ فَيُصَلِّيْ رَكْعَتَيْنِ وَكَانَ يُصَلِّيْ مِنَ اللَّيْلِ تِسْعَ رَكْعَاتٍ فِيْهِنَّ الْوِتْرُ وَكَانَ يُصَلِّيْ لَيْلاً طَوِيْلاً قَآئِماً وَلَيْلاً طَوِيْلاً قَاعِداً وَكَانَ إِذَا قَرَأَ وَهُوَ قَآئِمٌ رَكَعَ وَسَجَدَ وَهُوَ قَآئِمٌ وَكَانَ إِذَا قَرَأَ قَاعِدًا رَكَعَ وَسَجَدَ وَهُوَ قَاعِدٌ وَكَانَ إِذَا طَلَعَ الْفَجْرُ صَلّٰى رَكْعَتَيْنِ رَوَاهُ مُسْلِمٌ

https://teluguislam.net

హ్జ్రత్ అబ్దుల్లాహ్‌బిన్ షఖీఖ్ (రజి) గారు అంటున్నారు. నేను ఆయిషా (రజి) అనగా ప్రవక్త గారి (స.అ.సం.) ధర్మపత్ని గారిని ప్రవక్త (స.అ.సం.) గారి నమాజులను గూర్చి అడిగితిని. బీబీ ఆయిషా (రజి) ఇలా తెలిపారు. మహాప్రవక్త (స.అ.సం.) గారు జుహరు నందు ఫరజ్ ముందు నాలుగు రకాతులు నా ఇంటిలో ఆచరించేవారు. ఆ తర్వాత మస్జిదుకువెళ్ళి, మరలి వచ్చి రెండు రకాతులు ఆచరించేవారు. మరల ప్రజలకు మగ్‌రిబ్ నమాజు చేయించేవారు. యింటివద్ద రెండు రకాతులు ఆచరించేవారు. ఆ పిదప ప్రజలకు యిషా నమాజు చేయించి ఇంటికి వచ్చి రెండు రకాతులు ఆచరించేవారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు రాత్రి నమాజు (తహజ్జుద్) 9 రకాతులు ఆచరించేవారు. వితరు నమాజుతో సహా మహాప్రవక్త (స.అ.సం.) గారు రాత్రి అధిక సమయము నిలబడియు, అలాగే అధిక సమయము కూర్చుని నమాజు ఆచరించేవారు. నిలబడి ఖురాను పఠనము చేసినప్పుడు రుకూ, సజ్దాకూడా నిలబడియే చేసెడివారు. మరియు కూర్చుని పఠించినప్పుడు రుకూ, సజ్దా కూడా కూర్చునియే చేసెడివారు. ఫజరు నమాజు వేళ కాగానే రెండు రకాతులు (సున్నత్) ఆచరించేవారు. (ముస్లిం)

నమాజుల వివరములు

| నమాజు | ఫరజ్ రకాతులు | ఫరజ్‌కు ముందు సున్నతె ముఅక్కదా | ఫరజ్ తరవాత సున్నతె ముఅక్కదా |
|---|---|---|---|
| 1. ఫజర్ | 2 | 2 | -- |
| 2. జుహర్ | 4 | 2 లేక 4 | 2 |
| 3. అసర్ | 4 | -- | -- |
| 4. మగ్‌రిబ్ | 3 | -- | 2 |
| ౫. ఇషా | 4 | -- | 2 |

గుర్తుంచు కొనవలసిన విషయము ఏమనగా వితర్ నమాజు ఇషా సిద్ధాంతము 367లో తెలుపబడినది.

**మతసిద్ధాంతం 281 : జుహరులో ఫరజుకు ముందు రెండు రకాతుల సున్నతు కూడా ప్రవక్తగారి సదాచారాల్లో ఉంది.**

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ صَلَّيْتُ مَعَ رَسُوْلِ اللهِ ﷺ قَبْلَ الظُّهْرِ سَجْدَتَيْنِ وَبَعْدَهَا سَجْدَتَيْنِ وَبَعْدَ الْمَغْرِبِ سَجْدَتَيْنِ وَبَعْدَ الْعِشَاءِ سَجْدَتَيْنِ وَبَعْدَ الْجُمُعَةِ سَجْدَتَيْنِ فَاَمَّا الْمَغْرِبُ وَالْعِشَاءُ وَالْجُمُعَةُ فَصَلَّيْتُ مَعَ النَّبِيِّ ﷺ فِيْ بَيْتِهٖ رَوَاهُ مُسْلِمٌ

https://teluguislam.net

హ్రజత్ ఇబ్నె ఉమర్ (రజి) ఇలా తెలుపుతున్నారు. నేను ప్రవక్త (స.అ.సం.) గారి వెంట జుహరుకు ముందు రెండు, తరువాత రెండు, మగ్రిబ్, ఇషా మరియు జుమాల తరువాత రెండు రకాతుల సున్నతు ఆచరించాను. మగ్రిబ్, ఇషా మరియు జుము తరువాత నా నమాజులు ప్రవక్తగారి ఇంట్లో ఆచరించాను (ముస్లిం)

**మతసిద్ధాంతం 282 : సున్నత్ మరియు నఫిల్ నమాజులు రెండేసి రకాతులుగా ఆచరించవలెను.**

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ ﷺ قَالَ صَلَاةُ اللَّيْلِ وَالنَّهَارِ مَثْنٰى مَثْنٰى
رَوَاهُ أَبُو دَاوُدَ

హజరత్ ఇబ్నెఉమర్ గారి ఉల్లేఖన : మహా ప్రవక్త గారిలా వక్కాణించారు. "రాత్రి లేక పగటి వేళల నఫిల్ నమాజులు రెండేసి రకాతులుగా ఆచరించవలెను". (అబుదావూద్)

**మతసిద్ధాంతం 283 : ఫజర్ యొక్క సున్నత్ నమాజు తర్వాత కొంచెం సేపు కుడుప్రక్కన పరుండుట దైవప్రవక్తగారి సదాచారం.**

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ كَانَ النَّبِيُّ ﷺ إِذَا صَلّٰى رَكْعَتَيِ الْفَجْرِ
إِضْطَجَعَ عَلٰى شِقِّهِ الْأَيْمَنِ. مُتَّفَقٌ عَلَيْهِ.

హ్రజత్ ఆయిషా (రజి) ఇలా తెలిపారు. మహాప్రవక్త (స.అ.సం.) ఫజరునందు రెండు రకాతులు సున్నత్ ఆచరించిన తర్వాత కుడి ప్రక్కకు పరుండెడి వారు. (బుఖారీ, ముస్లిం)

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ ﷺ إِذَا صَلّٰى أَحَدُكُمْ
رَكْعَتَيِ الْفَجْرِ فَلْيَضْطَجِعْ عَلٰى يَمِينِهِ. رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُودَاوُدَ.

హజ్రత్ అబూహురైరా (రజి) గారి ఉల్లేఖన :మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రబోధించారు. మీలో ఎవరైనా ఫజరులోని సున్నత్ నమాజు రెండు రకాతులు ఆచరించిన తర్వాత అతడు తన కుడిప్రక్కకు పరుండవలయును. (తిర్మిజి, అబుదావూద్)

https://teluguislam.net

మతసిద్ధాంతం 284 : జుమా ఫరజు నమాజు తర్వాత నాలుగు లేక రెండు రకాతులు ఆచరించుట ముస్నూన్. జుమా నమాజు సిద్ధాంతముల అధ్యాయంలో 357 సిద్ధాంతం క్రింద హదీసు చూసుకొనుము.

మతసిద్ధాంతం 285 : ఫజరు నమాజ్‌లో ఫరజ్‌కు ముందు ఆచరించవలసిన రెండురకాతులు సున్నత్ ఆచరిచటానికి వీలు లేకపోతే ఫరజు తర్వాత వెంటనే లేచి ఆచరించకొనవచ్చును. లేక సూర్యోదయం తర్వాత ఐనను ఆచరించు కొనవచ్చును. రెండు విధములు సరిఐనవే. నమాజు వేళల అధ్యాయంలో సిద్ధాంతం 96 క్రింద హదీసు చూచుకొనుము.

మతసిద్ధాంతం 286 : జొహరు నమాజు నందు ఫరజ్‌కు ముందు ఆచరించ వలసిన నాలుగు రకాతులు సున్నత్ ఆచరించని పక్షమున ఫరజ్ తర్వాత ఆచరించుకొనవచ్చును.

మతసిద్ధాంతం 287 : వదలివేయబడిన నాలుగు రకాతులు ఫరజ్ తర్వాత రెండు రకాతులు, సున్నత్ చదివి ఆ తర్వాత ఆచరించువలెను.

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ كَانَ رَسُولُ اللهِ ﷺ إِذَا فَاتَتْهُ الْأَرْبَعُ قَبْلَ الظُّهْرِ صَلَّاهُنَّ بَعْدَ الرَّكْعَتَيْنِ بَعْدَ الظُّهْرِ. رَوَاهُ ابْنُ مَاجَه.

బీబీ ఆయిషా (రజి) ఇలా తెలిపినారు: మహాప్రవక్త (స.అ.సం.) గారు జుహరు నందు ఫరజ్ కు ముందు ఆచరించవలసిన నాలుగు రకాతులు ఆచరించకుండా ఉండిపోయినచో వారు (స.అ.సం.) ఫరజ్ తర్వాత రెండు రకాతులు (సున్నత్) ఆచరించి ఆ తర్వాత మొదటి నాలుగు రకాతులను ఆచరించేవారు. (ఇబ్నిమాజా)

మతసిద్ధాంతం 288 : అసర్ నమాజుకు ముందు రెండు లేక నాలుగు రకాతులు సున్నత్ గైర్ ముఅక్కదా ఆచరించవలెను'.

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ رَحِمَ اللهُ امْرَأً صَلَّى قَبْلَ الْعَصْرِ أَرْبَعاً. رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُودَاوُدَ.

https://teluguislam.net

హజ్రత్ అబ్దుల్లాహ్‌బిన్ ఉమర్ (రజి) ఇలా గారు అంటున్నారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు ఆదేశించారు. "ఎవరైతే అసరు ఫరజ్ నమాజుకు ముందు నాలుగు రకాతులు (సున్నత్‌గైర్‌ముక్కదా) ఆచరించునో వానిపై అల్లా యొక్క దయానుగ్రహములు కలుగుగాక!" (అహ్మద్, తిర్మిజి మరియు అబుదావూద్)

عَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُولُ اللّٰهِ ﷺ يُصَلِّي قَبْلَ الْعَصْرِ رَكْعَتَيْنِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

హజ్రత్ అలీ (రజి) గారు ఇలా అంటున్నారు. మహా ప్రవక్త (స.అ.సం.) గారు అసర్ ఫరజ్ నమాజుకు ముందు రెండు రకాతులు ఆచరించే. (అబుదావూద్)

**మతసిద్ధాంతం 289 :** ఇషా ఫరజ్ నమాజు తర్వాత రెండు రకాతులు సున్నతే ముఅక్కదా ఆచరించాలి సిద్ధాంతం 279 క్రింద హదీసు చూచుకొనుడు.

**మతసిద్ధాంతం 290 :** మగ్‌రిబ్ నమాజుకు ముందు రెండు రకాతులు 'సున్నతేగైర్ ముఅక్కదా' ఆచరిస్తే మంచిది.

عَنْ عَبْدِاللّٰهِ بْنِ مُغَفَّلٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ النَّبِيُّ ﷺ: صَلُّوْا قَبْلَ صَلَاةِ الْمَغْرِبِ رَكْعَتَيْنِ قَالَ فِي الثَّالِثَةِ لِمَنْ شَاءَ كَرَاهِيَةَ أَنْ يَتَّخِذَهَا النَّاسُ سُنَّةً مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అబ్దుల్లాహ్‌బిన్ ముఅఫ్ఫిల్ (రజి) గారు ఇలా తెలిపారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు మూడు పర్యాయములు ఇలా ఆదేశించారు. 'మగ్‌రిబ్ నమాజుకు ముందు రెండు రకాతులు ఆచరించుము. మూడవ పర్యాయము ఇలా వక్కాణించారు. "కోరినవారు ఆచరించగలరు" ప్రవక్త (స.అ.సం.) గారు మూడవసారి ప్రజలు దానిని సున్నతే ముఅక్కద చేసి కొందురేమో అని అనుమానంతో ఈ పదములు పలికిరి. (బుఖారి, ముస్లిం)

**మతసిద్ధాంతం 291 :** జుమా ప్రసంగం జరుగునప్పుడు వచ్చు వ్యక్తి ప్రసంగం జరుగుచున్నప్పటికీ తాను రెండు రకాతులు నమాజు ఆచరించాలి.

**మతసిద్ధాంతం 292 :** ప్రసంగం మధ్యలో ఆచరించే రెండు రకాతులు ముక్తసరిగా

https://teluguislam.net

ఉండవలయును. జుమా నమాజు సిద్ధాంతాల అధ్యాయములో 350 సిద్ధాంతం క్రింద హదీసు చూచుకొనుడు.

మతసిద్ధాంతం 293 : జుమా నమాజుకు ముందు నఫిల్ నమాజుల సంఖ్య నియమించబడలేదు. కాని రెండు రకాతులు తహియ్యాతుల్ మస్జిద్ ముఖ్యముగా ఆచరించాలి. ప్రసంగం జరుగుచుండినా సరే. జుమా నమాజు అధ్యాయములో 351 సిద్ధాంతం చూడవలయును.

మతసిద్ధాంతం 294 : జుమా నమాజుకు ముందు 'సున్నతే ముఅక్కదా' ఆచరించుట నిరాధారం.

మతసిద్ధాంతం 295 : వితర్ నమాజు తర్వాత కూర్చొని రెండు రకాతులు నఫిల్ ఆచరించుట సున్నత్‌లో పేర్కొనబడినది.

عَنْ أَبِيْ أُمَامَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ كَانَ يُصَلِّيْهِمَا بَعْدَ الْوِتْرِ وَهُوَ جَالِسٌ يَقْرَأُ فِيْهِمَا إِذَا زُلْزِلَتْ وَقُلْ يَا أَيُّهَا الْكَافِرُوْنَ. رَوَاهُ أَحْمَدُ۔

హజరత్ అబుఉమామా (రజి) గారు ఇలా ఉల్లేఖించారు: మహాప్రవక్త (స.అ.సం.) గారు నమాజు తర్వాత రెండు రకాతులు నఫిల్ కూర్చొని ఆచరించేవారు. మరియు అందులో సూరయే జిల్‌జాల్ మరియు ఖుల్‌యా అయ్యుహల్ కాఫిరూన్ చదివెడివారు. (అహ్మద్)

మతసిద్ధాంతం 296 : ఫరజ్ నమాజు పూర్తి చేసిన తర్వాత సున్నత్ నమాజులు ఆచరించుటకు స్థలమును మార్చవలెను. ఎందుకనగా దానితో ఫరజ్ మరియు సున్నత్‌లో వ్యత్యాసము తెలియనగును.

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: أَيَعْجِزُ أَحَدُكُمْ إِذَا صَلَّى أَنْ يَتَقَدَّمَ أَوْ يَتَأَخَّرَ أَوْ عَنْ يَمِيْنِهِ أَوْ عَنْ شِمَالِهِ. رَوَاهُ أَحْمَدُ۔

హజ్రత్ అబుహురైరా (రజి) గారు ఇలా తెలిపారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు ప్రశ్నించారు "నమాజు ఆచరించు వ్యక్తి ఫరజు ముగించిన తర్వాత (సున్నత్ లేక నఫిల్ ఆచరించుటకు) తన

https://teluguislam.net

స్థానం నుండి ముందు వెనుకలకు లేక కుడి నుండి ఎడమకు చలించలేదా?" అనగా ప్రక్కకు తొలగిపోవలెను. (అహ్మద్)

మతసిద్ధాంతం 297 : ఎలాంటి కష్టము, కారణం లేకుండా కూర్చుని నమాజు ఆచరిస్తే అతనికి సగం పుణ్యం లభించును.

عَنْ عِمْرَانَ بْنِ حُصَيْنٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَأَلَ النَّبِيَّ ﷺ عَنْ صَلَاةِ الرَّجُلِ قَاعِدًا قَالَ: إِنْ صَلَّى قَائِمًا فَهُوَ أَفْضَلُ وَمَنْ صَلَّى قَاعِدًا فَلَهُ نِصْفُ أَجْرِ الْقَائِمِ وَمَنْ صَلَّى نَائِمًا فَلَهُ نِصْفُ أَجْرِ الْقَاعِدِ. رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ وَأَبُو دَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ۔

హజ్రత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ (రజి) గారు మహా ప్రవక్త (స.అ.సం.) గారిని కూర్చుని నమాజు ఆచరించుటను గురించి సిద్ధాంతం అడగగా ప్రవక్త గారు ఇలా ప్రబోధించారు "నిలబడి నమాజు ఆచరించుట శ్రేష్ఠము. కూర్చుని ఆచరించు వానికి నిలబడి ఆచరించువాని పుణ్యంలో సగం పుణ్యం మాత్రమే లభించును. మరియు పరుండి నమాజు ఆచరించు వానికి కూర్చుని ఆచరించు వాని పుణ్యంలో సగం లభించును." (అహ్మద్, బుఖారీ, అబుదావూద్, నసాయి, తిర్మిజీ, ఇబ్నెమాజా)

మతసిద్ధాంతం 298 : సున్నత్ మరియు నఫిల్ నమాజులు వాహనము మీద కూర్చుని చేసుకొనవచ్చు.

మతసిద్ధాంతం 299 : నమాజు ప్రారంభించుటకు ముందు సవారీ (వాహనము) ముఖమును ఖిబ్లా వైపునకు త్రిప్పుకొనవలెను. తర్వాత అది ఏ వైపునకు వెళ్లినా సరే.

మతసిద్ధాంతం 300 : ఒక వేళ సవారి ముఖము ఖిబ్లా వైపుకు త్రిప్పుటకు వీలు లేకపోతే మరి ఏ వైపు ఉన్నా సరే నమాజు పూర్తి చేసుకొనవలయును. సఫర్ నమాజు అధ్యాయములో 332 సిద్ధాంతం క్రింద హదీసు చుచుకొనవలయును.

మతసిద్ధాంతం 301 : ఏదైనా కష్టము వున్నప్పుడు నఫిల్ నమాజును కొంచెం నిలబడి కొంచెం కూర్చుని చదువుకొనవచ్చును.

https://teluguislam.net

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ مَا رَأَيْتُ رَسُوْلَ اللّٰهِ ﷺ يَقْرَأُ فِيْ شَيْءٍ مِّنْ صَلَاةِ اللَّيْلِ جَالِساً حَتّٰى إِذَا كَبِرَ قَرَأَ جَالِساً حَتّٰى إِذَا بَقِيَ عَلَيْهِ مِنَ السُّوْرَةِ ثَلَاثُوْنَ أَوْ أَرْبَعُوْنَ آيَةً قَامَ فَقَرَأَهُنَّ ثُمَّ رَكَعَ . رَوَاهُ مُسْلِمٌ .

హజ్రత్ ఆయిషా (రజి) గారు ఇలా తెలిపారు :నేను మహాప్రవక్త (స.అ.సం.) గారిని రాత్రివేళ నమాజు కూర్చుని ఆచరించునట్లుగా ఎన్నడును చూడలేదు కాని వారు ముసలివారు అయినప్పుడు కూర్చుని ఖురాను పఠనం కావించెడివారు. 30 లేక 40 ఆయతులు మిగిలి ఉండగా లేచి నిలబడి వాటి పఠనం పూర్తిచేసి రుకూ చేసెడివారు. (ముస్లిం)

**మతసిద్ధాంతం 302 :** ఎక్కువ నిద్ర వచ్చుట వలన రాత్రి వేళ ఆచరించ వలసిన నఫిల్ నమాజు లేక మరి ఏవైన మామూలుగా చదువు జపములు (వజాఫా) చేయలేకపోతే దానిని ఫజరు, మరియు జుహరు నమాజుల మధ్య పూర్తి చేసుకొనవచ్చును.

عَنْ عُمَرَ بْنِ الْخَطَّابِ رَضِيَ اللّٰهُ عَنْهُ يَقُوْلُ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : مَنْ نَامَ عَنْ حِزْبِهٖ أَوْ عَنْ شَيْءٍ مِّنْهُ فَقَرَأَهُ فِيْمَا بَيْنَ صَلَاةِ الْفَجْرِ وَصَلَاةِ الظُّهْرِ كُتِبَ لَهُ كَأَنَّهُ قَرَأَهُ مِنَ اللَّيْلِ . رَوَاهُ مُسْلِمٌ .

హజ్రత్ ఉమర్ బిన్‌ఖత్తాబ్ (రజి) గారు ఇలా తెలిపారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రబోధించారు "ఏ వ్యక్తి అయినా రాత్రి చదువవలసిన వజీఫా (జపము) లేక ఇతర మామూలు విడిచిపెట్టి నిద్రపోతే, దానిని అతడు మరల ఫజరు మరియు జుహరుల మధ్యలో పూర్తి చేసుకుంటే అతనికి రాత్రి సమయమునే దానిని పూర్తి చేసుకున్నంత పుణ్యం లభించును. (ముస్లిం)

**మతసిద్ధాంతం 303 :** నఫిల్ నమాజులలో ఎక్కువ సేపు నిలబడి ఖురాన్ పఠించుట ప్రీతికరమైన విషయం.

عَنْ جَابِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ سُئِلَ رَسُوْلُ اللّٰهِ ﷺ أَيُّ الصَّلَاةِ أَفْضَلُ . قَالَ : طُوْلُ الْقُنُوْتِ . رَوَاهُ مُسْلِمٌ .

https://teluguislam.net

హ॥జత్ జాబైర్ (రజి) గారు ఇలా అంటున్నారు : మహా॥ప్రవక్త (స.అ.సం) గారిని శ్రేష్ఠమైన నమాజు ఏది అని ప్రశ్నించడం జరిగింది. వారు సమాధానమిచ్చారు. "ఏ నమాజులో అయితే పొడవైన ఖియామ్ (నిలుచుట) వుందో అది ఉత్తమం". (ముస్లిం)

عَنْ زِيَادٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ سَمِعْتُ الْمُغِيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ يَقُوْلُ: إِنْ كَانَ النَّبِيُّ ﷺ لَيَقُوْمُ لِيُصَلِّيَ حَتّٰى تَرِمَ قَدَمَاهُ أَوْ سَاقَاهُ فَيُقَالُ لَهُ، فَيَقُوْلُ: أَفَلَا أَكُوْنَ عَبْداً شَكُوْراً. رَوَاه الْبُخَارِيُّ.

హ॥జత్ జియాద్ (రజి) గారు ఉల్లేఖించారు : నేను హ॥జత్ ముగైరా (రజి) గారిని ఇలా పలుకుచుండగా విన్నాను. మహా॥ప్రవక్త (స.అ.సం.) గారు నమాజ్‌లో నిలబడితే వారి కాళ్ళు లేక మడిమలు వాచిపోయేవి. వారితో దానిని గురించి ప్రస్తావిస్తే వారు (స.అ.సం.) ఇలా చెప్పెడివారు. " నేను దేవునికి అత్యధికముగా కృతజ్ఞతలు సలుపు భక్తుడను కాకూడదా? (బుఖారి)

**మతసిద్ధాంతం 304 : నఫిల్ ఆరాధనలు ఎల్లప్పుడు క్రమబద్ధముగా చేయుట ప్రీతికరము. అవి తక్కువైనా సరే.**

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا أَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ سُئِلَ أَيُّ الْعَمَلِ أَحَبُّ إِلَى اللّٰهِ تَعَالٰى قَالَ: أَدْوَمُهُ وَإِنْ قَلَّ. رَوَاهُ مُسْلِمٌ.

హ॥జత్ ఆయిషా (రజి) గారు ఇలా ఉల్లేఖించారు : "ఏ కార్యము అల్లాహ్‌కు ఎక్కువ ప్రీతికరమైనది"? అని మహా॥ప్రవక్త (స.అ.సం.) గారిని ప్రశ్నించగా, వారు ఇలా జవాబు పలికారు. "నిత్యము చేయబడేది, అది కొంచెమైనా సరే" (ముస్లిం)

**మతసిద్ధాంతం 305 : సున్నత్ మరియు నఫిల్ నమాజులు ఇంటిలో ఆచరించుట ఉత్తమం.**

عَنْ زَيْدِ بْنِ ثَابِتٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ صَلُّوْا أَيُّهَا النَّاسُ فِيْ بُيُوْتِكُمْ فَإِنَّ أَفْضَلَ الصَّلَاةِ صَلَاةُ الْمَرْءِ فِيْ بَيْتِهٖ إِلَّا الْمَكْتُوْبَةَ. مُتَّفَقٌ عَلَيْهِ.

https://teluguislam.net

హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (రజి) గారి ఉల్లేఖన :మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "జనులారా! తమ ఇండ్లలో నమాజు ఆచరించు చుండుడు. ఎందుకనగా ఫరజ్ నమాజ్ తప్ప ఇతర నమాజులు (సున్నత్ మరియు నఫిల్) ఇంటిలో ఆచరించుకొనుట శ్రేష్టము. (బుఖారీ, ముస్లిం)

**మత సిద్ధాంతం 306 : ఫజరు నమాజు మరియు అసరు నమాజు తరువాత సూర్యాస్తమయమగు నంతవరకు ఎటువంటి నఫిల్ నమాజు ఆచరించకూడదు.**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُولَ اللّٰهِ ﷺ نَهٰى عَنِ الصَّلَاةِ بَعْدَ الْعَصْرِ حَتّٰى تَغْرُبَ الشَّمْسُ وَعَنِ الصَّلَاةِ بَعْدَ الصُّبْحِ حَتّٰى تَطْلُعَ الشَّمْسُ رَوَاهُ مُسْلِمٌ

హజ్రత్ అబుహురైరా (రజి) గారు ఇలా ఉల్లేఖించారు. మహాప్రవక్త (స.అ.సం.) గారు అసరు నమాజు తరువాత సూర్యాస్తమయము వరకు నమాజు ఆచరించుటను నివారించారు. అలాగే ఫజరు నమాజు తర్వాత సూర్యోదయము వరకు నమాజు ఆచరించుటను నివారించారు. (ముస్లిం)

**మత సిద్ధాంతం 307 : ఫజరు నమాజు మరియు అసరు నమాజు తరువాత ఫరజు నమాజు ఆచరించ వచ్చును.**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُولَ اللّٰهِ ﷺ قَالَ مَنْ أَدْرَكَ مِنَ الصُّبْحِ رَكْعَةً قَبْلَ أَنْ تَطْلُعَ الشَّمْسُ فَقَدْ أَدْرَكَ الصُّبْحَ وَمَنْ أَدْرَكَ رَكْعَةً مِنَ الْعَصْرِ قَبْلَ أَنْ تَغْرُبَ الشَّمْسُ فَقَدْ أَدْرَكَ الْعَصْرَ. رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ وَمُسْلِمٌ وَأَبُوْدَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ.

హజ్రత్ అబుహురైరా (రజి) గారు ఇలా ప్రబోధించారు. "మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రవచించారు. "ఎవడు సూర్యోదయమునకు ముందు ఫజరు నమాజు ఒక రకాతు పొందునో అతనికి ఫజరు నమాజు పుణ్యం లభించును. మరి ఏ వ్యక్తి సూర్యోదయమునకు ముందు ఒక రకాతు అసరు నమాజు పొందునో అతనికి సంపూర్ణముగా అసరు నమాజు ఆచరించు పుణ్యం లభించును". (అహ్మద్ బుఖారీ, ముస్లిం, అబుదావూద్ నసాయి, తిర్మిజీ మరియు ఇబ్నేమాజా)

వివరణ :- ఫజరు నమాజు ముందు సున్నత్ నమాజు ఆచరించకున్నట్లయితే ఫరజు తరువాత ఆచరించవచ్చును.

మతసిద్ధాంతం 308 : సున్నత్ మరియు నఫిల్ నమాజులు సవారి మీద చేసుకొనవచ్చును. ఖసర్ నమాజు అధ్యాయములో సిద్ధాంతం 375 క్రింద హదీసు చూసుకొనుడు.

మతసిద్ధాంతం 309 : ప్రయాణంలో సున్నత్ మరియు నఫిల్ నమాజు ఆచరించనవసరం లేదు. ఖసర్ నమాజు అధ్యాయములో 335 సిద్ధాంతం క్రింద హదీసు చూచుకొనుడు.

https://teluguislam.net